క్లుప్తంగా

ఈ- పంట నమోదు పూర్తి చేయండి



దుద్దేకుంట వద్ద పంటను పరిశీలిస్తున్న డీఏఓ ఉమామహేశ్వరమ్మ

బెళుగుప్ప: దుద్దేకుంట, కాలువపల్లిలో రైతులు రబీలో సాగు చేసి ఈ-క్రాప్‌లో నమోదైన పప్పుశనగ, కూరగాయల పంటలను జేడీఏ ఉమామహేశ్వరమ్మ శనివారం స్థానిక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలో మొత్తం 17 వేల ఎకరాల్లో రబీ పంటలు సాగు చేయగా 6,800 ఎకరాలకు ఈ-క్రాప్ నమోదు చేశామని ఏఓ పృథ్వీసాగర్ వివరించారు. జేడీఏ మాట్లాడుతూ నెల 31 వరకు రైతులు పంటలకు ప్రీమియం చెల్లించవచ్చన్నారు. కాలువపల్లి రైతు సేవ కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ భాగ్య, గ్రామస్థాయి అధికారులు తిమ్మన్న, రోజా, అర్చన, రైతులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే ప్రశాంతత



ధ్యాన శిక్షణను ప్రారంభిస్తున్న బీకే బసవరాజు

రాయదుర్గంటౌన్: ఈశ్వరీయ జ్ఞాన యోగ ధ్యాన శిక్షణతో మనిషి జీవితంలో ప్రశాంతత లభిస్తుందని ఈశ్వరీయ బ్రహ్మకుమారీల కర్ణాటక హుబ్లీ జోన్ ముఖ్య సంచాలకులు బీకే బసవరాజు తెలిపారు. శనివారం స్థానిక ఈశ్వరీయ విశ్వ విద్యాలయం(ఓంశాంతి)లో జ్ఞాన యోగ ధ్యాన శిక్షణ నిర్వహించారు. స్థానికం ఓంశాంతి సంచాలకురాలు బీకే యోగీశ్వరి, కణేకల్లు సంచాలకురాలు బీకే రాధ, కమలాక్షి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం చేయడం అలవర్చుకోవాలి

కంబదూరు: విద్యార్థులు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కన్వీనర్ చిత్తప్ప సూచించారు. శనివారం మండలంలోని ములకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధ్యాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పరమేశ్వరప్ప, పీడీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపురంలో ఇసుక రవాణా



ఈ నెల 12న రాత్రి డంప్ నుంచి ఇసుక తరలించిన దృశ్యం

డి హీరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని సిద్దాపురంలో రోజుకోచోట ఇసుక డంప్‌లు ఏర్పాటవుతున్నాయి. సీసీరోడ్ల నిర్మాణాల పేరుతో ఓ పచ్చముఠా ఇసుకను రోజంతా ఓ చోటకు తరలించి, చీకటి పడగానే టిప్పర్లలో కర్ణాటకు రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజు మార్చి రోజు 10 నుంచి 15 టిప్పర్లలో ఇసుక తరలిపోతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఒక్కో ఇసుక టిప్పర్ ఖరీదు రూ.70 వేల నుంచి రూ.80 వేలకు పైగా ఉంటుందని సమాచారం. ఇసుక డంప్‌పోటోలు, వీడియోలు తీసి ఆధారాలతో సహా అధికారులకు పంపినా పట్టించుకోలేదని స్థానికులు చెప్పన్నారు. తాజాగా మరోచోట ఇసుక డంప్ వెలుగుచూసింది. ఆ ఫొటోలు, వీడియోలను జిల్లా అధికారులకు పంపినట్లు సమాచారం.

రెవెన్యూ సదస్సులు

రాయదుర్గంటౌన్: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శనివారం రాయదుర్గం మండలంలోని చదంలో రెవెన్యూ సదస్సు జరిగింది. మొత్తం 9 అర్జీలు స్వీకరించినట్లు చెప్పారు.

కణేకల్లు: రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వసంతబాబు పేర్కొన్నారు. సొల్లాపురంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. తహసీల్దార్ ఫణికుమార్, వీఆర్వో, విలేజ్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా సాగునీటి సంఘం ఎన్నికలు

గుమ్మఘట్ట: బైరవానితిప్ప ప్రాజెక్టు సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ఏ రాము తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ మండల సమైఖ్య కేంద్రంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో కాలవ నాగరాజు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా సుబహాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఇరిగేషన్ డీఈఈలు కళ్యాణదుర్గం దామోదార్,రాయదుర్గం బలరాముడు, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈఈలు సాయిరాం, అనిల్, సాగునీటి సంఘం ప్రెసిడెంట్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ

ఉరవకొండ: పెన్నహోబిలం లక్ష్మీనృసింహస్వామికి కల్లూరుకు చెందిన గుడిసిరాయులు ఓబయ్యవారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విలువజేసే వెండి కిరీటాన్ని ఆలయ ఈఓ సాకే రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు ద్వారకానాథాచార్యులకు శనివారం అందించారు. నూతన రథానికి అనంతపురానికి చెందిన భక్తుడు శ్రీరాములు ఆయన సతీమణి మాధురి, కుమారుడు శేషసాయి రూ.లక్ష చెక్కు అందజేశారు.

జననేత జగన్‌కు జేజేలు



బ్రహ్మసముద్రంలో భారీ కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీ రంగయ్య,నాయకులు



పూలచెర్లలో కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



ఉరవకొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రణయ్‌రెడ్డి, నాయకులు

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఊరూరా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. పట్టణంలోని తన నివాసం వద్ద యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ భోజరాజ్‌నాయక్, పట్టణ, బొమ్మనహాళ్ మండల కన్వీనర్లు అరవ శివప్ప, వాల్మీకి రామాంజినేయులు, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులతో కలసి భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ లేకపోవడంతోనే సంక్షేమ పథకాలు ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఏడు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గరుడచేడు రాజగోపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ వన్నప్ప, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, కోఆప్షన్లు దిలవర్‌బాష, శ్రీనివాసులు, నజీర్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, కౌన్సిలర్లు గౌని లావణ్య, శారద, పైతోట సంజీవ, శ్రీలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, పీ గోవిందరాజులు, కొంతెం దేవరాజు, తట్టే మంజు, నాయకులు గొడిశెలపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, రాయంపల్లి రామాంజనేయులు, కేపీదొడ్డి రమేష్, సోములాపురం సుదర్శనరెడ్డి, గౌని శ్రీరామ్‌రెడ్డి, బోర్‌వెల్ ఆనందరెడ్డి, వెంకటరెడ్డి, వసంత, రాము, వార్డు ఇన్‌చార్జులు, గుమ్మఘట్ట, డి హీరేహాళ్, కణేకల్లు, బొమ్మనహాళ్, అర్బన్, మండలాలకు చెందిన పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు పార్టీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐదు మండలాల పార్టీ ఎంపీపీ, జెడ్పీటీసీలు, పార్టీ ముఖ్యనేతల సమక్షంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎంపీపీలు నరసింహులు, నారాయణరెడ్డి, దేవిబాయి, కరణం పుష్పావతి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, ఐదు మండలాల కన్వీనర్లు సోమశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, సుంకన్న, నాయకులు రాకెట్ల అశోక్, హావళిగి భరత్‌రెడ్డి, కరణం భీమిరెడ్డి, యోగేంద్రరెడ్డి, ఈశ్వర్‌బాబు, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, ఆమిద్యాల రాజేష్, గోవిందు, జోగి వెంకటేష్, లతీఫ్, ఉస్మాన్, ఆసీఫ్, జీఎంఎస్ మీరంబాషా, శర్మాస్, ఈడిగ ప్రసాద్, పచ్చిరవి, ప్రకాష్, ఓబుళమ్మ, రేణుకమ్మ, అంగదాల అంజి, సుద్దాల వెంకటేష్, ఆమిద్యాల అలిమినేని అనిల్ పాల్గొన్నారు.

కూడేరు: ఇప్పేరులో శనివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యుడు రమేష్, ఉప సర్పంచ్ కేశన్న , నేతలు తిమ్మారెడ్డి, వన్నూరుస్వామి, కిష్టప్ప, కుంటెన్న, వెంకటనాయుడు, బాషా, ధనుంజయ, బాలు, పెద్దన్న పాల్గొన్నారు.

శెట్టూరు: మండల వ్యాప్తంగా, అయ్యగార్లపల్లిలో జెడ్పీటీసీ మంజునాథ, లింగదీర్లపల్లిలో శివ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేశారు. ములకలేడు, లక్ష్మంపల్లి, యాటకల్లులో నిర్వహించారు. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, జెడ్పీటీసీ మంజునాథ, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, పోస్ట్ రామకృష్ణ, హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, రాజశేఖర్ రెడ్డి, టైలర్ వన్నూరుస్వామి, రామిరెడ్డి, లింగప్ప, ముంజు, వీరభద్రప్ప, రామాంజినేయులు, ఆదిశేషు, రఫీ, లింగదీర్లపల్లి శివ, సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ నరసింహులు, బీసీ విభాగం తాలుకా అధ్యక్షులు విజయ్‌కుర్, అయ్యగార్లపల్లి పాలయ్య, మంజు పాల్గొన్నారు.

కంబదూరు: మండలం వ్యాప్తంగా, కదిరిదేవరపల్లి,అచ్చంపల్లిలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ములకనూరులో మాజీ ఎంపీపీ తిమ్మరాజమ్మ, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ ఆధ్వర్యంలో అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. అండేపల్లి, సమన్వయకర్త తలారి రంగయ్య, బీసీ,రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, యువజన నాయకుడు బీమేష్, సీనియర్ నాయకులు తిమ్మరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, మల్లురి వెంకటేశులు, అండేపల్లి రామాంజినేయులు, సాకే తిమ్మప్ప, ఎంపీటీసీలు మీసేవ కుమార్, సోమశేఖర్, మల్లేష్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, మైనార్టీ నాయకుడు దాదు,నాయకులు లోకనాథ్‌రెడ్డి, శ్యామంత్‌రెడ్డి, వెంకటప్ప, విల్సన్, కిరణ్, వార్డు మెంబర్లు రాజు,రమేష్, బేల్దారి రామకృష్ణ, మధు, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, శీన,చెన్నకేశవులు, మారుతి, బేల్దారి అనిల్, అండేపల్లి కేశవులు, శివ,హరి, శ్రీకాంత్, వంశీ, నోవా పాల్గొన్నారు.

వజ్రకరూరు: కొనకొండ్లలో,చాబాల ఎస్సీ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు వై.భీమిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కాకర్ల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణాయాదవ్, సీనియర్ నాయకులు తిప్పారెడ్డి, మాజీ ఎంపీపీలు రమణారెడ్డి, రామచంద్ర, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ జయచంద్రా నాయుడు, సర్పంచులు నంచర్ల ఇందిరమ్మ, జయేంద్రరెడ్డి, తిరుపాల్‌యాదవ్, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, శివలింగ, బోయరాంబాబు, చాబాలగురు, చెన్నబసన్నగౌడ్, రాజశేఖర్‌యాదవ్, గోవిందు, రాజు, దుద్దెకుంటసూరి, మహాలింగ, లాలెప్ప, గురు స్వామి, కేశన్న, ముస్టూరు ఎర్రిస్వామి, సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారా య ణ ప్ప, ముల్లాలాలు సాహెబ్, సాకేరప్ప, శ్రీని వాసు లు, దావీదు, దినేష్, నవీన్, గణేష్, భాస్కర్, కరె న్న, కర్రెప్ప, నాగరాజు, రాజేంద్రప్రసాద్ పా ల్గొ న్నారు.

విడపనకల్లు మండల కేంద్రంలో శనివారం జగన్ జన్మదిన వేడుకలు జరిపారు. ఎంపీపీ కరణం పుష్పావతి, భరత్‌రెడ్డి, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, మండల కన్వీనర్ బసన్న, బోయ నాగేంద్ర, ఆంజనేయులు, బి.సుంకన్న, కేశన్న, హనుమంతు, ఉమాశంకర్, హంపయ్య, కురుబ రమేష్, మడకశిర, రాజశేఖర్, జనార్దనరెడ్డి, ఎంపీటీసీ తిమ్మరాజు, వడ్డే మల్లికార్జున రఘురాం, ఎంపీటీసీలు రాజశేఖర్ పాల్గొన్నారు.



కణేకల్లులో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న నాయకులు



విడపనకల్లులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కూడేరు: మండల కేంద్రంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, నేతలు రామాంజనేయులు, ప్రమీలమ్మ, ఈశ్వరయ్య, నరసింహులు, శంకర్ నాయక్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్, సంగప్ప, వేణు, గిరీష్ రెడ్డి, శీనా తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని గ్రామాల్లో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల కన్వీనర్ మచ్చన్న, బెళుగుప్ప, శివలింగప్ప, శ్రీనివాసులు, సర్పంచులు రుద్రానంద, రామిరెడ్డి, వైస్ సర్పంచ్ లింగన్న, తిప్పేస్వామినాయక్, నరేంద్ర, రాజగోపాల్, శ్రీనివాసరెడ్డి, పూల ప్రసాద్, పాతన్న, వెంకటరెడ్డి, వెంకటేశులు, వేణుగోపాల్, పాతన్న, తిమ్మారెడ్డి, తగ్గుపర్తి అనిల్, బాబురెడ్డి, రాముగాయల్, నరసింహారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నరిగన్న, ఎర్రిస్వామి, శ్రీనివాసనాయక్, బాబు, రమనేపల్లి అనిల్, రమేష్ పాల్గొన్నారు.

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండల కేంద్రంలో జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ భోజరాజ్‌నాయక్, సోములాపురం సర్పంచ్ సుదర్శనరెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, తొండ వెంకటేశులు, సందీప్‌పాటిల్, సింగాడి జగదీష్, సింగాడి మంజు, అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని 36 గ్రామాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. కుందుర్పి, ఎనుములదొడ్డిల్లో పండ్లు, బ్రెడ్లు అందించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు జంబుగుంపల తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మాజీ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఈ.రాము, ఎంపీటీసీ సభ్యులు హనుమంతరాయుడు,ఈరన్న, సర్పంచ్ మారుతేశ్వరీ, వార్డు సభ్యుడు మంజునాథ, మర్చంట్ గోపాల్, బాబు, పైగేరి పాలాక్షి, మూర్తి, సుబ్రి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంతో పాటు సంతేకొండాపురం గ్రామంలో కేక్ కట్ చేశారు. సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి హాజరయ్యారు.ఎంపీపీలు చంద్రశేఖర్ రెడ్డి, మారుతమ్మ, మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్‌లు రామ్‌మోహన్, ఆదినారాయణరెడ్డి, ఎల్లప్ప, గంగాధర్, నాయకులు నారాయణపురం వెంకటేశులు, గొళ్ల సూరి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అయ్యన్న, గంగాధరప్ప, యూత్ కన్వీనర్ రాము, ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ మాదవప్ప, గోపాల్ రెడ్డి, పాతలింగప్ప, తిమ్మరెడ్డి, మంజు, దేవపుత్ర, నరసింహులు, తిరుపాల్ రెడ్డి, ఏసప్ప, గోవింద్‌పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు లోకేష్, రమేష్, పరమేశ్వర, విశ్వనాథ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, సతీష్, చందు, వన్నూరుస్వామి, ప్రభాకర్‌గౌడ్, సూర్యప్రతాప్‌రెడ్డి, బసప్ప, బసవరాజు, రామకృష్ణ, శీన, జయరామ్‌రెడ్డి, జీఎం నాయుడు, తిరుమలరెడ్డి, జగదీశ్వ రరెడ్డి, హరి, సుంకేష్, రాముడు, ముత్తన్న, దర్గన్న పా ల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీనాయకులు, కార్యకర్తలు జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. దొడగట్ట, ముద్దినాయనపల్లి, శిబాయి గ్రామాల్లో కేక్ కట్ చేశారు. దొడగట్ట నారాయణ, గోవిందప్ప, గంగప్ప, వెంకటేశులు, బసవరాజు, అశోక్, తమ్మన్న, సూరి, పాలన్న, నరసన్న, రాజు, రామాంజి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీలోని ఒంటిమిద్ది, గోళ్ళ, పాలవాయి, బోరంపల్లి గ్రామాల్లో వేడుకలు జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణి, నాయకులు గోపాల్, సోమశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణ, సూరి, వంశీ, అశోక్, శివ పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలో జగన్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. కణేకల్లులో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ యు.లీలావతి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణీ, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, నాయకులు కోళకుర్తి జయరామిరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మారెంపల్లి మారెన్న వేడుకలు నిర్వహించారు. సర్పంచులు ప్రకాష్‌చౌదరి, రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి, తిప్పారెడ్డి, ఫణీంద్ర, కురుబ యల్లప్ప, ఎంపీటీసీ శరబన్న, మాజీ ఎంపీటీసీ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు యంత్రకాయల వన్నూరప్ప, కెంగుట రామిరెడ్డి, పెన్నోబులేషు, సుంకన్న పాల్గొన్నారు. 43ఉడేగోళంలో జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వేమన, గోపాల్, గోవిందు, లాలుస్వామి, రామాంజనేయులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మెట్టు వేడుకలు నిర్వహించారు. బెణికల్లులో మెట్టు పాల్గొన్నారు. జక్కలవడికి, మాల్యాం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. పూలచెర్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బళ్లారి ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్లు కంటిచూపుతో బాధపడే వారికి పరీక్షలు నిర్వహించారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. పూలకుంట గ్రామంలో యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి హాజరయ్యారు.



కూడేరులో...



పూలకుంటలో జగన్ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బెళుగుప్పలో మాజీ సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



కుందుర్పిలో...



శెట్టూరులో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



రోగులకు బ్రెడ్లు, పండ్లు అందిస్తున్న నేతలు



కొనకొండ్లలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

హైదరాబాద్‌లో జగనన్న జన్మదిన వేడుకలు..

ఉరవకొండ: హైదరాబాద్‌లో వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఐటీ విభాగం నాయకులతో కలిసి భారీ కేక్‌ను ఎమ్మెల్సీ కట్ చేశారు.

మరోసారి జగన్‌ను సీఎంను చేసుకుందాం

కళ్యాణదుర్గం: ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. భారీ కేక్‌ను పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ సీనియర్ నేతలు మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, రఘునాథ్‌రెడ్డితో కలిసి కట్ చేశారు. పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు సుధీర్, తిరుమల వెంకటేశులు, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, హరి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, మారుతి, ఎంపీపీ మారుతమ్మ, జెడ్పీటీసీ మంజునాథ్, వైస్ ఎంపీపీ భీమేష్, సీనియర్ నాయకులు నారాయపురం వెంకటేశులు, గోళ్ల సూరి, రేవన్న, యర్రంపల్లి కృష్ణమూర్తి, అడ్వొకేట్ హనుమంతరెడ్డి, ఎంఎస్ రాయుడు, దొడగట్ట నారాయణ, తలారి సత్తి, అంజి, కొల్లప్ప, గణేష్, మహిళా నాయకురాలు చందనా శివాజీ, ప్రియాంక, నాగరాజు, కిరీటి యాదవ్, గోవిందు, గంగాధర్, నీలిశంకరప్ప, హనుమంతరాయుడు, అజయ్, నరసింహులు, రాజశేఖర్‌రెడ్డి, మల్లి, మోహన్‌రెడ్డి, గంగాధర్, బిక్కి హరి, దీపు, ఉమేష్, పాండు, రామిరెడ్డి, ప్రతాప్, రంగా, జానీ పాల్గొన్నారు.



దొడగట్టలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



లింగదీర్లపల్లిలో కేక్‌కట్ చేస్తున్న అభిమానులు



ఉద్దేహాళ్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కంబదూరులో...



డీహీరేహాళ్‌లో...

సంక్షిప్త సమాచారం

24న రైతుల సమావేశం

గుమ్మఘట్ట: ఈ నెల 24న బీటీపీలో ఆయకట్టు రైతుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జలవనరుల శాఖ డీఈఈలు రాయదుర్గం, కళ్యాణదుర్గం డీఈఈలు బలరాముడు, దామోదర తెలిపారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు హాజరుకానున్నట్లు తెలిపారు.

నగదు అపహరణ

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో ఓ రైతుకు చెందిన రూ.75వేలు నగదు దుండగులు శనివారం అపహరించారు. బాధితుడు అశోక్ తెలిపిన మేరకు.. బోరంపల్లికి చెందిన అరటి రైతు అశోక్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నుంచి రూ.75వేలు విత్‌డ్రా చేసుకొని బైక్ సైడ్ బ్యాగులో ఉంచి బళ్లారి మిట్ట సమీపంలో ఉన్న మార్కెట్‌కు వెళ్లాడు. తిరిగి వచ్చి చూస్తే నగదు కనిపించలేదు. పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.

25 మందికి ఉద్యోగాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాబ్‌మేళాలో 25 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. జాబ్‌మేళాలలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, ఫ్లిప్‌కార్ట్, క్రెడిట్ యాక్సెస్ కంపెనీలు పాల్గొన్నాయి. డీఆర్‌డీఏ సీడాప్ డీపీ ట్రైనర్ నారాయణస్వామి, ఏపీ ఎస్ఎస్‌డీసీ కోఆర్డినేటర్ రాము పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

రాయదుర్గంటౌన్: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని అర్బన్ సీఐ జయానాయక్ సూచించారు. శనివారం బీటీపీ రోడ్డు హైవే వద్ద వాహనాలు తనిఖీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

కుందుర్పి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ఆర్‌డీటీ ధ్యేయమని డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అప్పాజిపాళ్యం గ్రామంలో ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో తాగునీటి పథకం నిర్మాణానికి సర్పంచ్ గంగాధర్‌తో కలసి భూమిపూజ చేశారు. ఆర్‌డీ భీరలింగప్ప, మండల కోఆర్డినేటర్ మురళీనాథ్, ఆర్డీటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే ఏకాగ్రత

కూడేరు: ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారని వైద్యాధికారి లక్ష్మీనారాయణ విద్యార్థులకు సూచించారు. శనివారం కలగళ్ల ప్రాథమిక పాఠశాలలో వైద్యాధికారి లక్ష్మీనారాయణ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. సూపర్ వైజర్లు రవీంద్ర, యశోద, ఎంఎల్‌హెచ్‌పీ శిరీన్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మైనార్టీ విభాగం నాయకుడికి పరామర్శ

ఉరవకొండ: పట్టణానికి చెందిన వార్డు సభ్యుడు కణేకల్లు షాహెనాజ్ భర్త, పార్టీ మైనార్టీ విభాగం నాయకుడు కణేకల్లు రఫీక్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పరామర్శించారు. రఫీక్‌ను ఇటీవల టీడీపీ సానుభూతిపరులు పాతకక్షలతో దాడి చేసి గాయపరిచారు. దీంతో అతను ఉరవకొండ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఉరవకొండ, వజ్రకరూరు ఎంపీపీలు నరసింహులు, దేవిబాయి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, ఆసీఫ్, ఓబన్న, రామాంజనేయులు, రేణుక, సురేష్ తదితరులు పరామర్శించారు.

భక్తి శ్రద్ధలతో శాంతి పూజ



ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

శెట్టూరు: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శాంతి పూజలు నిర్వహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ అనంతరం శాంతి పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ నేత ఉమామహేశ్వరనాయుడు హాజరయ్యారు.